

## క్రిస్మస్ మరియు నూతన సంవత్సర శుభాకాంక్షలు

సుజనులను రక్షింపగ దివ్యతేజమే వెలిగెను మరియు సుతుడు జనియించి జగతిలో వెలుగు నింపెను.
క్రైస్తవ సోదరీ సోదరులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, అధికారులకు, అనధికారులకు,
ప్రజలకు, మా విద్యార్థినీ విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, ఆంథోనీస్ స్టాఫ్‌కు
క్రిస్మస్, నూతన సంవత్సర 2026 మరియు సంక్రాంతి శుభాకాంక్షలు.

శుభాకాంక్షలతో...
మేనేజ్‌మెంట్



డాక్టర్ ఈదర సల్‌మోన్ రెడ్డి – చైర్మన్ & ఫౌండర్
ఈదర పాపులమ్మ – ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్
ఈదర జయబాలరెడ్డి – అడ్మినిస్ట్రేటివ్ హెడ్
ఈదర జ్యోతిరెడ్డి – కాలేజ్ ప్రిన్సిపాల్
ఈదర విజయ్ కుమార్‌రెడ్డి – అకాడమిక్ డైరెక్టర్
ఈదర అరుణ రెడ్డి – స్కూల్ ప్రిన్సిపాల్

సెయింట్ ఆంథోనీస్ హై స్కూల్ (Co -Ed)
సెయింట్ ఆంథోనీస్ జూనియర్ కళాశాల
సెయింట్ ఆంథోనీస్ డిగ్రీ కళాశాల
} బాలికలకు మాత్రమే

హైస్కూల్, జూనియర్, డిగ్రీ కళాశాల
బాలికలకు హాస్టల్ వసతి కలదు.
శాంతినగర్, సంగారెడ్డి ఫోన్: 08455-274165 ,270906



తెలుగు డిజిటల్ దినపత్రిక

# సిరి

...People Voice | www.siridaily.com

గురువారం, డిసెంబర్ 25, 2025 | సంపుటి-2 సంచిక-11 పేజీలు- 12

The Largest Readers Local Digital Daily


# నేడే క్రిస్మస్

## క్రిస్మస్ వేడుకలకు ముస్తాబైన మెదక్ సిఎస్ఐ చర్చి

- రంగురంగుల విద్యుత్ కాంతులతో ఆకట్టుకుంటున్న చర్చి అందాలు
- ఆసియా ఖండంలోనే ఖ్యాతిగాంచిన సిఎస్ఐ చర్చి
- ఉదయం 4:30గంటలకు వేడుకలు ప్రారంభించనున్న మాడరేటర్ రైట్ రేవరండ్ రూబెన్ మార్క్
- వేడుకలకు గట్టి పోలీస్ బందోబస్తు
- ఏర్పాట్లు పూర్తి చేసిన మెదక్ డయాసిస్ ప్రతినిధులు



5,6





క్రిస్మస్ అనగానే టక్కున గుర్తొచ్చేది మెదక్ చర్చి. ఆసియా ఖండంలోనే అతిపెద్ద చర్చిగా అతీసుందరమైన నిర్మాణంగా గుర్తింపుపొందింది. యేసయ్య సన్నిధిగా.. క్రైస్తవుల ఆరాధన మందిరంగా..మెదక్ మహాదేవాలయంగా..ప్రముఖ టూరిస్ట్ ప్లేస్ గా దేశ విదేశాల్లో గుర్తింపుపొందిన మెదక్ కెథిడ్రల్ చర్చి గురువారం జరిగే వేడుకలకు ముస్తాబైంది. సుందరకట్టడం.. అంకుటిత దీక్ష.. ప్రతి రాతిలో కొట్టొచ్చినట్లు కనబడే జీవనకళ .. వందేళ్లు పద్ద చెక్కుచెదరని కళాత్మకత.. ఈ చర్చిని వర్ణించేందుకు బహుశా అక్షరాలు సరిపోవేమో.. నేడు క్రిస్మస్ సందర్భంగా ఉదయం 4:30 గంటలకు మాడరేటర్ రైట్ రేవరండ్ రూబెన్ మార్క్ మొదటి ఆరాధన తో క్రిస్మస్ వేడుకలు ప్రారంభిస్తారు.

మెదక్ ప్రతినిధి, సిరిన్యూస్



# 109లో నష్టపోయిన రైతులకు న్యాయం జరిగేలా చేస్తా

- ఎంతదాకైనా వెళ్లి పోరాటం చేస్తాం..
- అధైర్య పడకండి అండగా ఉంటాం..
- మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు
- సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి నివాసంలో తేనెటి విందు కార్యక్రమానికి హాజరైన మాజీ మంత్రి

3




# తెలంగాణలో ఎగిరేది గులాబీ జెండాయే

## రెండేళ్లు ఓపిక పట్టండి.. వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే

- దేవుళ్లనే మోసం చేసిన రేవంత్ కు ప్రజలను మోసం చేయడం లెక్కనా
- రైతులకు 24గంటల కరెంట్ ఇస్తానని చెప్పి 12 గంటలు ఇవ్వడం లేదు
- ఫీజులు ఇవ్వకుండా విద్యార్థుల జీవితాలతో చెగాటం
- కొత్త పథకాలు దేవుడెరుగు.. ఉన్న పథకాలను తొలగిస్తుండ్రు
- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు

తెలంగాణలో ఎగిరేది గులాబీ జెండాయేనని, బీఆర్ఎస్ నేతలు అధైర్యపడొద్దని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు అన్నారు. ఒక రెండేళ్లు ఓపిక పట్టండి.. వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని దీమా వ్యక్తం చేశారు. రైతులకు రుణమాఫీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి గుడులు, చర్చిల మీద ఒట్టేసి దేవుళ్లనే మోసం చేసిన రేవంత్ కు ప్రజలను మోసం చేయడం లెక్కనా అని ప్రశ్నించారు. రైతులకు 24గంటల కరెంట్ ఇస్తానని చెప్పి 12గంటలు కూడా ఇవ్వడం లేదని ఆరోపించారు. కొత్త పథకాలు దేవుడెరుగు.. ఉన్న పథకాలను తొలగిస్తున్నారని విమర్శించారు. సర్పంచి ఎన్నికల్లో 6000 కాంగ్రెస్ గెలుస్తే.. 4000 బీఆర్ఎస్ గెలిచిందన్నారు. కాంగ్రెస్ పార్టీ డబ్బు, గుండాయిజం, మద్యం, పోలీసులు అన్ని రకాలుగా ప్రయత్నం చేసిన బీఆర్ఎస్ 40శాతనికి గెలిచి నిలిచిందన్నారు.

మెదక్ ప్రతినిధి /నర్సాపూర్ (సిరి న్యూస్)

4

# విజయవంతంగా ముగిసిన సాంస్కృతిక ఉత్సవం

- గీతంలో ఆర్ట్ స్కేప్-25 పేరిట మూడు రోజుల వేడుకలు
- ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు



**పటాన్ చెరు, డిసెంబర్, 24 (సిరి న్యూస్) :** హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జీఎస్ హెచ్ఎస్) లోని లలిత, ప్రదర్శన కళల విభాగం ఆధ్వర్యంలో నృత్యం, సంగీతం, దృశ్య కళలను వేడుకగా జరుపుకునే మూడు రోజుల సాంస్కృతిక ఉత్సవం 'ఆర్ట్ స్కేప్-25'ను విజయవంతంగా నిర్వహించారు. జీఎస్ హెచ్ఎస్ డైరెక్టర్ డాక్టర్ శామ్యూల్ తరు, లలిత, ప్రదర్శన కళల విభాగాధిపతి డాక్టర్ లలిత సింధూరి ల సమక్షంలో ఈ ఉత్సవాన్ని గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు ప్రారంభించారు. మొదటి రోజు విద్వాన్ డి.శ్రీనివాస్ 'డివైన్ స్ట్రింగ్స్' పేరిట నిర్వహించిన వీణా కచేరీ మంత్రముగ్ధులను చేసి, శుభారంభాన్ని అందించిం ది. ముత్తుస్వామి దీక్షితార్ స్వరపరిచిన 'మహాగణపతిం' కీర్తనతో ప్రారంభమై, ఒక శుభప్రదమైన, ఉత్తేజకరమైన వాతావరణాన్ని నెలకొల్పింది. దీని తరువాత త్యాగరాజ ప్రసిద్ధ కీర్తనలైన 'బ్రోవభారమా', 'నగుమోము'లను ఆలపించారు. ఇవి ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కచేరీకి వయోలిన్ పై దినకర్, మృదంగంపై రామకృష్ణ, ఘటంపై చంద్రకాంత్ సహకారం అందించి, ఈ ప్రదర్శనకు మరింత వన్నె తెచ్చారు. రెండవ రోజు, విద్వాన్ ఆనందు మురళి కర్ణాటక గాత్ర కచేరీతో ప్రారంభమైంది. ఆయన గంభీర నటరాగంలో డాక్టర్ ఎం.బాలమురళీకృష్ణ స్వరపరిచిన పడవవర్ణంతో కచేరీని ప్రారంభించారు. వివిధ వాగ్గేయకారుల కూర్పులను ప్రదర్శిస్తూ, ఆయన శైలీపరమైన బహుముఖ ప్రజ్ఞను, సంగీత గాంభీర్యాన్ని ప్రదర్శించారు. సదాబహార్ 'హరివరాసనం'తో ముగిసి, శాశ్వత ముద్ర వేసింది. మృదంగంపై విద్వాన్ టి.పి.బాలసుబ్రహ్మణ్యన్, వయోలిన్ పై విద్వాన్ కౌండిన్య ఆయనకు సహకరించారు. దీని తరువాత, విద్వాన్ అంజు అరవింద్ అందించిన మనోహరమైన భరతనాట్య ప్రదర్శన జరిగింది. ఆమె ప్రధాన అంశంగా 'నవరస మోహన'ను, ఆ తరువాత 'శ్రీరామచంద్ర కృపాలు' భజనను ప్రదర్శించారు. ఆమె భావప్రకటనతో కూడిన అభినయం, లయబద్ధమైన నైపుణ్యం ఎంతగానో ప్రశంసలందుకున్నాయి. ఈ ప్రదర్శన పూర్వి రాగంలో తిల్లనా తో ముగిసి, ప్రేక్షకుల కరతాళ ధ్వనులు అందుకుంది. చివరి రోజు, దర్భా సోదరీమణులు-విద్వాన్ హరిణి, విద్వాన్ మృదురవళి అందించిన హృద్యమైన నేపథ్య గాత్ర ప్రదర్శనతో ప్రారంభమైంది. వారి ప్రదర్శన స్పష్టత, సౌందర్యాత్మక ఆకర్షణతో విభిన్న సంగీత ప్రక్రియలను ఆవిష్కరించింది. వారితో పాటు తబలా పై విద్వత్ సాయి కిరణ్, వేణువు-కీబోర్డుపై విద్వత్ సాయి రాఘవ సహకారం అందించారు. విద్యత్ పి.బి.వైష్ణవి ఉత్సాహభరితమైన కూచిపూడి కచేరీతో ఆర్ట్ స్కేప్-25 ముగిసింది. ఆమె తిరుప్పావైని ప్రార్థనా రచనగా ప్రారంభించి, తరంగం ప్రధాన అంశంగా వ్యక్తీకరణతో కథ చెప్పడం ప్రేక్షకులను ఆకర్షించింది. కళాత్మక నైపుణ్యం, ఉత్సాహభరితమైన వేడుకగా ఆర్ట్ స్కేప్-25 నిలిచింది. విద్యార్థులలో సాంస్కృతిక వారసత్వం, సృజనాత్మక వ్యక్తీకరణను ప్రోత్సహించడంలో గీతం నిబద్ధతను చాటిచెప్పింది.







# విద్యతోనే సమూల మార్పులు

- జిల్లా ఇన్‌చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి





**చేగుంట డిసెంబర్ 24 (సిరి న్యూస్) :** విద్యతోనే సమూల మార్పు అని ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. చేగుంట మండలం కేంద్రంలోని రైతు వేదిక వద్ద నేడు జరిగిన కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి తో కలిసి ఆయన పాల్గొన్నారు, చేగుంట,నార్సింగి మండలాలకు చెందిన 38 మంది లబ్ధిదారులకు 38.4 లక్షల చెక్కులను అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేగుంట ప్రజల చిరుకాల వాంఛ డిగ్రీ కాలేజ్, కొత్త పాలకవర్గం సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్ కోరిక మేరకు నూతన గ్రామపంచాయతీ భవనాలకు కృషి చేస్తానని అన్నారు, అనంతరం ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డల పెండ్లికి ఆర్థిక భరోసా కల్పించాలనే గొప్ప సంకల్పంతో,మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్,కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, వంటి పథకాలను ప్రవేశపెట్టారని ఈ పథకాలు ద్వారా లక్షలాది పెదా కుటుంబాలకు వరంగా మారాయని అన్నారు. చేగుంట గ్రామపంచాయితీ కార్యాలయం శిధిలావస్థలో ఉందని, వెంటనే నూతన భవనం నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. ఇటీవల కురిసిన వర్షాల వల్ల రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయని, వాటి మరమ్మత్తు పనులను తక్షణమే ప్రారంభించాలని సూచించారు. ఇంచార్జ్ మంత్రిగా దుబ్బాక నియోజకవర్గంపై ప్రత్యేక శ్రద్ధ వహించి అభివృద్ధి పనులకు ప్రాధాన్యం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అలాగే విద్యుత్ సమస్యలు, తాగునీటి, సాగునీటి సమస్యలపై త్వరలో అధికారులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఆర్డీఓ జయచంద్ర రెడ్డి,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంగళరావు, ఎంపీడీవో చిన్నారెడ్డి, ఎమ్మార్వో శివప్రసాద్, ఎస్సై చైతన్యకుమార్ రెడ్డి, చేగుంట సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్,ఉప సర్పంచ్ మహమ్మద్ రఫీక్, చేగుంట పట్టణ వార్డు మెంబెర్స్,వివిధ గ్రామాల సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, వార్డ్ నెంబర్లు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.






# దోమడుగు రైతులకు మాజీమంత్రి మద్దతు



**గుమ్మడిదల రూరల్ , డిసెంబర్ 24 ( సిరి న్యూస్) :**నల్లకుంటను ఎర్రకుంటగా మార్చిన హెట్రో యూనిట్ వన్ పారిశ్రమను వెంటనే మూసివేయాలని దోమడుగు గ్రామ రైతులు పాడిపశులతో జాతీయ రహదారిపై నిరసన వ్యక్తం చేశారు గుమ్మడిదల మండల పరిధిలోని దోమ డుగు గ్రామంలో కొన్ని నెలలుగా దోమడుగు గ్రామ కాలుష్య వ్యతిరేక పోరాట కమిటీ కెవిపీసీ ఆధ్వర్యంలో ప్రజలు నిరసనలు తెలుపుతున్నారు. హెటీరో పరిశ్రమ కారణంగా నల్లకుంట చెరువు పూర్తిగా కలుషితమై ఎర్రకుంటగా మారి భూగర్భ జలాలు విషపూరితమై పంటలు నష్టపోతున్నాయని పశువులు మృతి చెందుతున్నాయని గ్రామస్తులు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. బుధవారం దోమడుగు గ్రామ ప్రజలు పాడిపశువులతో కలిసి జాతీయ రహదారిపై భారీ ర్యాలీ నిర్వహించారు. హెటీరో పరిశ్రమకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ పరిశ్రమను శాశ్వతంగా మూసి వేయాలని డిమాండ్ చేశా రు. ఈ ర్యాలీలో మాజీ మంత్రి సిద్ధిపేట ఎమ్మెల్యే హరీష్ రావు పాల్గొని వారికి సంఘీభావం తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. హెటీరో పరిశ్రమ కాలుష్యం కారణంగా ఏకంగా ఒక్క చెరువు పూర్తిగా కలుషితగా మారిందని అన్నారు. తద్వారా భూగర్భ జలాలు పాడి పంటలు నష్టపోతున్నాయని ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కళ్ల ముందు కాలుష్యం కనిపిస్తున్న అధికారులు ఎందుకు స్పందించడం లేదని రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశా రు. రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజలపై ఇప్పటికైనా చిత్త శుద్ధి ఉంటే పరిశ్రమపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కమిటీ స భ్యులు గ్రామ రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.














# 109లో నష్టపోయిన రైతులకు న్యాయం జరిగేలా చేస్తా

- **మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు**

**గుమ్మడిదల రూరల్ , డిసెంబర్ 24 ( సిరి న్యూస్) :**109 సర్వే నంబర్ లో నష్టపోయిన రైతులకు తగిన న్యాయం చేస్తానని మాజీ మంత్రి హరీష్‌రావు హామీ ఇచ్చారు. బుధవారం మున్సిపల్ కేంద్రమైన గుమ్మడిదలలో సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి నివాసంలో తేనెటి విందు కార్యక్రమానికి హాజరైనారు. గుమ్మడిదల గ్రామ సమీపంలోని 109 సర్వే నంబర్లో నష్టపోయిన రైతులు ఈ సందర్భంగా ఆయనను కలిసి తమ గోడును వెల్లబుచుకున్నారు. రైతుల పక్షాన న్యాయం జరిగేలా తగిన చర్యలు తీసుకుంటామని రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పఠాన్ చెరువు నియోజకవర్గ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, జిన్నారం వెంకటేశం గౌడ్, మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి, రాజేష్ స్థానిక నాయకులు పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, విజయభాస్కర్ రెడ్డి హుస్సేన్, సంతోష్ రెడ్డి, నరసింహారెడ్డి, దేవేందర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, నర్సింగరావు, శ్రీనివాస్, ఆంజనేయులు, సత్యనారాయణ, శ్రీకాంత్ గౌడ్ రైతులు పాల్గొన్నారు



# గ్రామాల అభివృద్ధికి సహకారంఅందిస్తా

- **పటాన్ చెరు ఎమ్మెల్యే జీఎంఆర్**

**గుమ్మడిదల రూరల్ , డిసెంబర్ 24 ( సిరి న్యూస్)** :గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగాలని తన పూర్తి మద్దతు సహకారం ఉంటుందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పేర్కొన్నారు.. గుమ్మడిదల మండల పరిధిలోని గ్రామ పంచాయతీ ఎన్నికలలో గెలుపొందిన అభ్యర్థులు బుధవారం పటాన్చెరువు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు.. ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన అనంతారం వీరారెడ్డిపల్లి కొత్తపల్లి రామిరెడ్డిబావి నల్లవల్లి కానుకుంట మంబాపూర్ గ్రామాలకు చెందిన సర్పంచులు ఉప సర్పంచులు వార్డు మెంబర్లు ను ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు అనంతరం ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రజల చేత ఎన్నికయ్యే ప్రజాప్రతినిధులు ప్రజా సంక్షేమమే పరమావధిగా పనిచేయాలని సూచించారు. గ్రామాల అభివృద్ధికి ఎల్లప్పుడూ సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో గుమ్మడిదల మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్ సీనియర్ నాయకులు షేక్ హుస్సేన్ వెంకటేష్ నూతన సర్పంచులు కొమ్ము శ్రీను దుర్గా నర్సింగ్ రావు మంజుల సత్తయ్య ఉప సర్పంచులు పోచయ్య యాదిరెడ్డి జయేంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# జిల్లాలో మెరుగైన వైద్య సేవలు

- **కలెక్టర్ రాహుల్ రాజ్**

**చేగుంట డిసెంబర్ 24 (సిరిన్యూస్) :**మెదక్ జిల్లాలో గతంలో కంటే భిన్నంగా ప్రభుత్వ వైద్య సేవలు మెరుగుపడినవని, తాసిల్దార్ కార్యాలయంలో రికార్డులు భద్రపరచడంలో, రిజిస్టర్ల నిర్వహణలో సిబ్బందికి అవగాహన అవసరమని, మండలంలో పశు వైద్య సేవలు విస్తృత పరచాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. చేగుంట మండలంలో విస్తృతంగా పరిశీలించిన, కలెక్టర్ ముందుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. తప్పనిసరిగా సిబ్బంది సమయపాలన పాటించి రోగులకు వైద్య సేవలు అందించాలని విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, కలెక్టరేట్ కార్యాలయంలో సీసీటీవీ కెమెరాల ద్వారా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పని తీరును పర్యవేక్షించడం జరుగుతుందని, ప్రజలందరూ సహకరించి ప్రభుత్వ వైద్య సేవలను వినియోగించుకోవాలని సూచించారు, అనంతరం తాసిల్దార్ కార్యాలయాన్ని పరిశీలించి రికార్డు రూమ్ లో భద్రపరిచిన రికార్డులను పరిశీలిస్తూ రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించడం లేదని దీని మీద సిబ్బందికి సరైన అవగాహన లేకపోవడం శిక్షణలు నిర్వహించి అవగాహన పెంపొందించడం ద్వారా నైపుణ్యత కలిగి సిబ్బంది సక్రమంగా విధులు నిర్వహిస్తారని తద్వారా పారదర్శకత రెవెన్యూ కాలనీ లక్ష్యంగా ముందుకు పోతున్నామని చెప్పారు. తదుపరి పశువైద్యశాలను సందర్శించి పశువులకు అందుతున్నవైద్య సేవలు, టీకాలు నిర్వహణ సంబంధిత వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శివప్రసాద్, శ్రీకాంత్,వైద్యాధికారులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







# తెలంగాణలో ఎగిరేది గులాబీ జెండాయే



## రెండేళ్లు ఓపిక పట్టండి.. వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే

- దేవుళ్లనే మోసం చేసిన రేవంత్ కు ప్రజలను మోసం చేయడం లెక్కనా
- రైతులకు 24గంటల కరెంట్ ఇస్తానని చెప్పి 12గంటలు కూడా ఇవ్వడం లేదు
- ఫీజులు ఇవ్వకుండా విద్యార్థుల జీవితాలతో చెగాటం
- కొత్త పథకాలు దేవుడెరుగు.. ఉన్న పథకాలను తొలగిస్తుండ్రు
- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు

**మెదక్ ప్రతినిధి /నర్సాపూర్:డిసెంబర్ 24(సిరి న్యూస్) :** తెలంగాణలో ఎగిరేది గులాబీ జెండాయేనని, బిఆర్ఎస్ నేతలు అధైర్యపడొద్దని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు అన్నారు.ఒక రెండేళ్లు ఓపిక పట్టండి.. వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని దీమా వ్యక్తం చేశారు.బుధవారం నర్సాపూర్ నియోజకవర్గంలో నూతనంగా గెలిచిన బిఆర్ఎస్ సర్పంచుల,ఉపసర్పంచ్ మరియు వార్డ్ మెంబెర్స్ సన్మాన కార్యక్రమం నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా హాజరై హరీష్ రావు మాట్లాడారు. రైతులకు రుణమాఫీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి గుడులు, చర్చి ల మీద ఒట్టేసి దేవుళ్లనే మోసం చేసిన రేవంత్ కు ప్రజలను మోసం చేయడం లెక్కనా అని ప్రశ్నించారు.రైతులకు 24గంటల కరెంట్ ఇస్తానని చెప్పి 12గంటలు కూడా ఇవ్వడం లేదని ఆరోపించారు.కొత్త పథకాలు దేవుడెరుగు.. ఉన్న పథకాలను తొలగిస్తున్నారని విమర్శించారు.సర్పంచి ఎన్నికల్లో ఒక ముఖ్య మంత్రి కాలుకు బలపం కట్టుకొని తిరగడం ఎప్పుడు జరగలేదు. ఓటమి భయంతో రేవంత్ రెడ్డి ఊరు ఊరు తిరిగి ప్రచారం చేసాడని,ఎక్కడైనా అధికారంలో ఉన్న పార్టీ 90శాతం స్థానిక సంస్థల్లో విజయం సాధిస్తుంది. కానీ 6000 కాంగ్రెస్ గెలుస్తే 4000 బీఆర్ఎస్ గెలిచిందన్నారు. కాంగ్రెస్ పార్టీ డబ్బు, గుండాయిజం, మద్యం, పోలీసులు అన్ని రకాలుగా ప్రయత్నం చేసిన బీఆర్ఎస్ 40శాతనికి గెలిచి నిలిచిందన్నారు.సీఎం రేవంత్ రెడ్డిది మేకపోతు గాంబీర్యమని, గతంలో బీఆర్ఎస్ ను మొలకెత్తనియ్య అన్నాడు ఇవ్వాళా 4000 మంది సర్పంచులు రేవంత్ రెడ్డి గుండెల్లో నుండి మొలకెత్తిళ్లన్నారు. కాంగ్రెస్ వాళ్లకు భయం పట్టుకుంది అందుకే కార్పొరేషన్ ఎన్నికలు పెట్టకుండా నామినెటే పద్ధతి తెస్తారంట.. ఎంపిటిసి, జడ్పీటీసీ ఎన్నికలు



కూడా పెట్టడానికి భయపడే పరిస్థితి రేవంత్ రెడ్డిదన్నారు.కేంద్రం నుండి వచ్చే డబ్బులు వందకు 85 రూపాయలు డైరెక్ట్ సర్పంచ్ అకౌంట్ లోనే పడుతాయి. రేవంత్ రెడ్డికి సంబంధం లేదు. మీకు మంజూరయ్యే డబ్బులతో మీ గ్రామాలను అభివృద్ధి చెయ్యండి. ఎవ్వరికి భయపడాల్సిన పని లేదన్నారు.మిమ్మల్ని ఇబ్బంది పెట్టె ప్రతి ఒక్కరి పేర్లు రాసి పెట్టుకోండి. అందరి లెక్కలు తేలుద్దాం.. ఎవ్వరిని వదిలిపెట్టేది లేదన్నారు. ఓడిపోయిన సర్పంచి అభ్యర్థులు అధైర్య పడొద్దు మీకు కచ్చితంగా భవిష్యత్ ఉంటది. గెలిచిన వారికి బాధ్యత ఉంటది. పార్టీ అందరిని కడుపులో పెట్టుకొని చూసుకుంటదన్నారు. కాంగ్రెస్ పాలన అంత సగం సగం ఆగమాగం.. రైతు బంధు అన్నారు రెండు పంటలకు ఇచ్చారు రెండు పంటలకు ఎగొట్టారు. బోనస్ బోగస్, బతకమ్మ చీరలు సగం సగమని ఏద్దేవా చేశారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అన్నారు.. మండలానికి ఒక్క ఊరు అన్నారు ఒక్కసారి ఇచ్చి బంద్ చేసారు. రాజీవ్ యువవికాసం అన్నారు.. వికసించక ముందే వాడిపోయిందన్నారు. కొత్త పథకాలు దేవుడెరుగు కెసిఆర్ తెచ్చిన పథకాలను బంద్ చేసారు. కల్యాణ లక్ష్మి లో తులం బంగారం అన్నారు.. బంగారం ధర లక్ష అయ్యింది కానీ తులం మాత్రం రాలేదు. కెసిఆర్ లగ్గానికి చెక్కు ఇస్తే ఈ రేవంత్ పాలనలో పిల్ల పుట్టాక చెక్కులు ఇచ్చే పరిస్థితి. కల్యాణ లక్ష్మి కింద రూ 900 కోట్లు బకాయిపడ్డ ప్రభుత్వం రేవంత్ సర్కార్ ది అన్నారు. కెసిఆర్ హయాంలో బిసి, ఎస్సీ, ఎస్టీ పిల్లల చదువుల కోసం ఏడాదికి రూ 2500 కోట్లు ఫీజు రీయింబర్స్మెంట్ కోసం విడుదల చేసేది. రేవంత్ వచ్చాక రూ 9000 కోట్లు పెండింగ్ లో పెట్టి పిల్ల జీవితాలతో చెలగాటం ఆడుతున్నాడని విమర్శించారు.తండాలను గ్రామ పంచాయతీలుగా చేసి 10శాతం రిజర్వేషన్ ఎస్టీలకు కెసిఆర్ ఇస్తే.. రేవంత్ రెడ్డి ఎస్టీలను మోసం చేస్తున్నాడు. ద్రోహం చేస్తున్నాడన్నారు. లంబాడాలకు ఒక్క మంత్రి పదవి కూడా ఇవ్వలేదు ఈ కాంగ్రెస్ పార్టీ. ఒక్క నర్సాపూర్ నియోజకవర్గ తండాలకే రోడ్ల కోసం రూ 54కోట్లను నాడు కెసిఆర్ మంజూరు చేసారని గుర్తు చేశారు.ఎన్నికలు ఎప్పుడు జరిగిన వచ్చేది బిఆర్ఎస్ పార్టీ.. సీఎం అయ్యేది మన కెసిఆర్ యే నన్నారు.వందల కోట్లు పెట్టి రేవంత్ రెడ్డి ఫుట్ బాల్ ఆడితే ప్రజలకు ఎం వస్తది. నీతో తెలంగాణ ప్రజలు ఫుట్ బాల్ అదే రోజు తొందరలోనే ఉన్నది. అందాల పోటీ మీద, ఫుట్ బాల్ మ్యాచుల మీద ఉన్న ప్రేమ రైతులకు ఎరువుల సరఫరా మీద లేకపోవడం బాధాకరమన్నారు. రైతులను యాప్ ల పేరుతో ఇబ్బంది పెడుతున్నారు. కెసిఆర్ హయాంలో ఏ యాప్ లేకుండనే సరఫరా చేసాము కదా ఇప్పుడు ఎందుకు ఇవన్నీ కోర్రిలు పెడుతున్నారని ప్రశ్నించారు.కెసిఆర్ హయాంలో రైతులకు 24గంటలు కరంటు ఇస్తే రేవంత్ హయాంలో 12 గంటలు కూడా సరిగా ఇవ్వడం లేదు. చెప్పేది 24 గంటలు ఇచ్చేది 12 గంటలని ఆరోపించారు.ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యేలు సునీత రెడ్డి,చింత ప్రభాకర్, రాష్ట్ర నాయకులు దేవేందర్ రెడ్డి,గోపి చంద్రాగౌడ్ తదితరులు ఉన్నారు.

## సర్పంచ్‌లకు ఎమ్మెల్యేల సన్మానం

**శివంపేట్ డిసెంబర్ 24 ( సిరి న్యూస్) :** శివంపేట మండలంలోని వివిధ గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ మద్దతుతో గెలుపొందిన నూతన సర్పంచ్ ఉప సర్పంచ్ లను వార్డు సభ్యులను బుధవారం రోజు నర్సాపూర్ నియోజకవర్గంలోని సాయి కృష్ణ గార్డెన్స్ లో రాష్ట మాజీ మంత్రి, ప్రస్తుత సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు మరియు నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి శివంపేట మండలంలోని బిఆర్ఎస్ పార్టీ మద్దతుతో గెలుపొందిన వారిని ఘనంగా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా మాజీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, మెదక్ జిల్లా మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్,శివంపేట తాజా మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, శివంపేట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజా రమణ గౌడ్, మండలంలోని వివిధ గ్రామాల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు , నూతన సర్పంచ్ లు ఉప సర్పంచులు వార్డు సభ్యులు పాల్గొన్నారు.





# నేడే క్రిస్మస్



## క్రిస్మస్ వేడుకలకు ముస్తాబైన మెదక్ సిఎస్ఐ చర్చి

- ఆసియా ఖండంలోనే ఖ్యాతిగాంచిన సిఎస్ఐ చర్చి
- ఉదయం 4:30గంటలకు వేడుకలు ప్రారంభించనున్న మాడరేటర్ రైట్ రేవరండ్ రూబెన్ మార్క్
- వేడుకలకు గట్టి పోలీస్ బందోబస్తు
- ఏర్పాట్లు పూర్తి చేసిన మెదక్ డయాసిస్ ప్రతినిధులు

**రంగురంగుల విద్యుత్ కాంతులతో ఆకట్టుకుంటున్న చర్చి అందాలు**

**మెదక్ ప్రతినిధి: సిరిన్యూస్ :** అతి సుందర ఆధ్యాత్మిక కట్టడం కు అప్పుడే వందెళ్లు పూర్తి చేసుకుంది. ఆసియా ఖండంలోనే రెండో అతి పెద్దదిగా పేరొంది న కరుణామయుడు కోవెల... మానవత్వానికి.. మతసామరస్యానికి ప్రత్యేకగా నిలిచి మహోన్నత నిర్మాణం... ఈ అద్భుత నిర్మాణం ఎంతోమంది ఆకలి ఆకలి తీర్చింది.. అందుకేనేమో మతానికి కాకుండా ఈ చర్చ్ పర్యాటకంగా ప్రజల మనస్సుల్లో నిలుస్తోంది. 1979 సంవత్సరంలో ఇంగ్లాండ్ నుంచి వచ్చిన వెస్లీయన్ మెథడిస్ట్ వారు మెదక్ ప్రాంతంలో కార్యకలాపాలు ప్రారంభించారు.అప్పట్లో మత ప్రబోధకుడైన పాస్నెట్ మెదక్ పట్టణంలోని ఓ చిన్న చర్చిలో మత గురువుగా నియమితులయ్యారు. క్రీస్తు అంటే ఎంతో భక్తి విశ్వాసాలు ఉన్న ఆయన మెదక్ ప్రాంతంలో మత ప్రచారంతో పాటు సేవా కార్యక్రమాలు చేపట్టారు ప్రస్తుత మిషన్ కాంపౌండ్ లోని చిన్న చర్చి సమీపంలో నిర్మించిన రెండంతస్తుల భవనంలో నే నివసించేవాడు. రోజు మాదిరిగా నే ఓ సాయంత్రం భవనం పైకి ఎక్కి పై అంతస్తు పై భాగంలో నుంచి చర్చిని గమనించాడు. చర్చి కన్నా తాను నివసించే భవనం ఎత్తుగా ఉండడం సరికాదని భావించాడు. తప్పునిసద్దికునే మార్గం గురించి తీవ్రంగా ఆలోచించాడు. ఈ క్రమంలో ఆలోచన మెదిలింది తన నివాస భవనం కన్నా చాలా పెద్దదైన చర్చిని నిర్మించడం ద్వారా పాప పరిహారం చేసుకోవాలని నిర్ణయించాడు. ఇంగ్లాండ్ లోని స్నేహితులకు తన ఆలోచన చెప్పాడు. వారు తమ వంతు సహకారాలకు భరోసా ఇచ్చారు. అదే సమయంలో నాటి హైదరాబాద్ రాష్ట్రంలో భయంకరమైన కరువు ఏర్పడింది. దుర్భిక్షం నెలకొంది. పంటలు పండే పరిస్థితి లేక పనులు దొరక్క ప్రజలకు ఉపాధి కరువైంది. వేలాదిమంది ఆకలి దప్పులతో అల్లాడారు ఈ నేపథ్యంలోనే పాస్నెట్... పనికి ఆహారం తరహాలో చర్చి నిర్మాణం పనులు చేపట్టారు. తద్వారా



ప్రజలకు పని ఉపాధి చూపి ఆదుకున్నారు ఈ విషయం తెలిసిన మెదక్ ప్రాంతవాసుల కాక పొరుగు జిల్లాల నుంచి సైతం ప్రజలు మెదక్బాట పట్టారు 1914లో మెదక్ చర్చి నిర్మాణ పనులు ప్రారంభమై 1924లో పూర్తయ్యాయి.

### చర్చి నిర్మాణంలో ప్రత్యేకతలు...

చర్చి నిర్మాణంలో పలు చారిత్రక కట్టడాలు ఉన్నాయి. చర్చి లోపల 40 స్తంభాలు ఉన్నాయి పైకప్పు ఎక్కడ చూసినా సిలువ ఆకారంలో ఉండడం ప్రత్యేకము. అలాగే చర్చి లోపలికి వెళ్తుంటే పది మెట్లు తర్వాత చుట్టూరా 66 చొప్పున ఎడమ కుడి వైపు విద్యుత్ సొబగులు సమకూరేల తామర పూలతో నిర్మించిన దిమ్మెలు గొలుసులతో కలపబడి ఉంటాయి. బైబిల్ లోని 66 గ్రంథాలకు సూచికగా 66 దిమ్మేలు ప్రతిగగా నిలుస్తున్నాయి.. ఏసుప్రభుకు ప్రధానంగా 12 మంది శిష్యులు ప్రపంచవ్యాప్తంగా సువార్తను పరిచయం చేయాలని ప్రభువు వారికి భోజనం చేశారు ఆయన 12 మంది శిష్యులకు గుర్తుగా 12 మెట్లు చర్చిలో నిర్మించారు.

### సూర్య కిరణాలు.. సుందర దృశ్యాలు..

చర్చి మొత్తం మూడు గాజు కిటికీలు ఉన్నాయి. వీటిని ఇంగ్లాండ్ కు చెందిన ఫ్రాంక్ ఓ సాలిజ్బారి రూపొందించారు. చర్చి లోపల ఆరాధించే స్థలంలో ఒకటి చొప్పున ఉత్తరం, తూర్పు, పడమర వైపు నిర్మించారు. ఈ కిటికీలపై సూర్యకిరణాలు పడితేనే అపురూప దృశ్యాలు కనబడతాయి. సూర్యుడు తూర్పున ఉదయించి పడమరన అస్తమిస్తాడు. ఉత్తరం వైపు కిరణాలు పడే అవకాశం లేకున్నా ఈ కిటికీని సూర్యకిరణాలు దరిచేరడం విశేషం. తూర్పు పడమరనపడే కాంతిపుంజలు కింద వేసిన బండలపై వక్రీభవనం చెంది ఉత్తరం వైపునకు ప్రసరిస్తాయి. ఈ మూడు కిటికీలకు స్థలాన్ని వదిలి వేరువేరు సంవత్సరాల్లో అమర్చినట్లు చెబుతుంటారు.

### తూర్పు కిటికీ యేసు జన్మ వృత్తాంతం

ఏసు పుట్టుకను తెలియజేలా ఈ కిటికీ ని 1947లో అమర్చారు. సూర్యకిరణాలు పడితేనే ప్రకాశవంతమైన చిత్రాలు దర్శనమిస్తాయి. కింది భాగంలో యేసు ప్రభువు తల్లి మరియా, తండ్రి యేసేపు, తొట్టెలో బాల యేసు ఎడమవైపు గొల్లలు మధ్యలో గాబ్రియల్ లోక రక్షకులు కుడివైపు జ్ఞానులు ఉంటారు. పై భాగంలో యేసుకి ఇష్టమైన పిల్లలు, మధ్యలో పెద్దమనిషి చిత్రాలు కనిపిస్తాయి. ఏసు పుట్టుకకు 700 ఏళ్లకు క్రితమే ఏసుప్రభు పుడతాడని యేష యా అనే ప్రవక్త తాను రాసిన గ్రంథంలో చెప్పారు. ఆయన గుర్తుగా ఈ కిటికీలో పెద్దమనిషి నీ పెట్టినట్లు ప్రతితీ.

### యేసు సిలువ వృత్తాంతం పడమర కిటికీలో

యేసు సిలువ సందర్భాన్ని తెలియజేశేలా రూపొందించిన ఈ కిటికీని 1958లో అమర్చారు శిలువ ఎత్తుకున్న తర్వాత కింద కూర్చొని ఉన్న తల్లి మరియ, మీద చెయ్యి పట్టుకొని నిలబడి మద్ద లేని మరియా దృశ్యాలు కనిపిస్తాయి. ఎడమవైపు స్త్రీలతో పాటు ఏసు శిష్యుడు యేహన్ నిలబడి ఉంటాడు. ఏసు తన శిష్యుడు యోహాన్ కు ఏడు మాటలు చెబుతున్న తీరును ఈ దృశ్యాలు కళ్ళ కడతాయి. కుడివైపు బల్లెం పట్టుకొని ఉన్న శతాధిపతి కూడా కనిపిస్తాడు. దీనిపై హిందీ తెలుగు ఇంగ్లీష్ భాషల్లో వాక్యాలు ఉన్నాయి.



### జిల్లా ప్రజలందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు : రోహిత్ రావు , ఎమ్మెల్యే మెదక్

మెదక్ జిల్లా ప్రజలకు,క్రైస్తవ సోదరీ సోదరీమణులకు మన మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు క్రిస్మస్ శుభాకాంక్షలుతెలిపారు. ప్రేమ భావాన్ని సేవాతత్పరతను, క్షమ గుణాన్ని బోధించిన క్రీస్తు జన్మ దినం క్రైస్తవులకు అత్యంత సంతోషకరమైన రోజు అని పేర్కొన్నారు. క్రైస్తవ సోదరీ సోదరీమణులకు అందరికీ శుభం చేకూరాలని ఆ ఏసుప్రభు ను ప్రార్థించానన్నారు. కుటుంబ సమేతంగా సుఖసంతోషాలతో క్రిస్మస్ వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. మన యేసు క్రీస్తు దీవెనలు ప్రతి ఒక్కరి పైన లభించేయాలని ప్రజలందరూ సంతోషంగా జీవించాలని ఆ ఏసుప్రభును కోరుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.









# మెదక్ చర్చి ముస్తాబు



ప్రపంచ ప్రఖ్యాత గాంచిన మెదక్ సిఎస్ఐ చర్చి క్రిస్మస్ ఉత్సవాలకు సుందరంగా ముస్తాబైంది.. రంగు రంగుల విద్యుత్ దీపాలతో చర్చిని అందంగా అలంకరించారు.గురువారం ఉదయం 4:40 గంటల నుంచి మొదటి ఆరాధన తో క్రిస్మస్ వేడుకలు ప్రారంభం కానున్నాయి. మాడరేటర్ రైట్ రేవరండ్ రూబెన్ మార్క్ వేడుకలను ప్రారంభించి దైవ సందేశం ఇవ్వనున్నారు.పలు ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల కోసం చర్చి అవరణలో పలు ఏర్పాట్లు చేశారు. తెలంగాణ తో పాటు పలు రాష్ట్రాలకు చెందిన వారు ఇక్కడికి వచ్చి క్రిస్మస్ సంబరాలు జరుపుకుంటారు.. ఆలయ నిర్వాహకుల తో పాటు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు..లక్షలాది మంది భక్తులు తరలివస్తున్నందున జిల్లా పోలీసు యంత్రాంగం గట్టి బందోబస్తు ఏర్పాటుచేసింది.ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడుపుతోంది.వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక క్యాంపు ఏర్పాటు చేసింది.భక్తులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు మెదక్ పాస్టరెట్ ట్రెజరర్ గంట సంపత్ తెలిపారు













# జలజీవన సౌజన్యంతో ఉచిత టైలరింగ్ శిక్షణ



**తూప్రాన్ డిసెంబర్ 24 సిరి న్యూస్) :** తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని 11 వ వార్డు పడాలపల్లి గ్రామం లో జల జీవన ఉమెన్ ఎంపవర్మెంట్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత టైలరింగ్ శిక్షలను మరియు సబ్సిడీలో మిషినరీలు ఇస్తూ శిక్షణ కార్యక్రమాన్ని పూర్తి చేయడం జరిగింది ఇందులో భాగంలో పోడాలపల్లి మరియు తూప్రాన్ సంబంధించి 40 మంది విద్యార్థులకు శిక్షణను పూర్తి చేసుకోవడం జరిగింది ఈ సందర్భంగా ఈ 40 మంది విద్యార్థులకు సర్టిఫికెట్ డిస్ట్రిబ్యూట్ మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి మరియు మాజీ కౌన్సిలర్ అరుణ వెంకట్ గౌడ్ చేతుల మీదుగా సర్టిఫికెట్ పంపిణీ చేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి మాట్లాడుతూ నేర్చుకుని వదిలేయకుండా ప్రతి ఒక మహిళ జీవనోపాధిని నేర్చుకోవాలని మరియు మెప్మా ఆధ్వర్యంలో వచ్చే యూనిఫామ్స్ ని కుట్టాలని ఆ యూనిఫామ్స్ అనేవి ఇప్పుడు నేర్చుకున్న సభ్యులకు అందే విధంగా చూస్తానని చెప్పడం జరిగింది మాజీ కౌన్సిలర్ అరుణ వెంకట్ గౌడ్ మాట్లాడుతూ గ్రామంలో మహిళలకు టైలరింగ్ నేర్పించడం వల్ల ఒక జీవన ఉపాధి కలుగుతుందని తనే స్వయంగా ఎవరిపైన ఆధారపడకుండా బతుకుచ్చని చెప్పడం జరిగింది జల జీవన్ సంస్థ సీఈఓ రవికుమార్ సార్ గారు మాట్లాడుతూ ఇది మహిళలకు జీవనోపాధి కల్పించడం లక్ష్యంగా పెట్టుకొని నడుపుతున్నామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి, కౌన్సిలర్ అరుణ వెంకట్ గౌడ్ జల జీవన సంస్థ సీఈవోళవి కుమార్, డిస్టిక్ కోఆర్డినేటర్-శిల్ప, ట్రైనర్స్ రవళి శ్రీలత కార్యక్రమంలో పాల్గొన్నారు..

# ఆయుత చండీయాగ యజ్ఞం



**తూప్రాన్ డిసెంబర్ 24 సిరి న్యూస్) :** తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో శ్రీ లలితా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో అయుత చండీ యాగ యజ్ఞ కార్యక్రమాలలో భాగంగా బుధవారం మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పూజ యజ్ఞ కార్యక్రమాలలో పాల్గొని శ్రీ లలితా పరమేశ్వరీ దేవి ఆలయంలో అమ్మవారి సన్నిధానంలో మహిళలు భక్తులు ప్రతిరోజు అత్యంత భక్తి శ్రద్ధలతో కుంకుమార్చన అభిషేక కార్యక్రమాలు నిర్వహించి అదేవిధంగా సుమారు 60 జంటలు దైవభక్తితో భక్తులు ఆయుత చండీ యాగ యజ్ఞంలో పాల్గొని ఘనమైన అయుత చండీయాగ యజ్ఞం నిర్వహించారు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు శృంగేరి కంచి పుష్పగిరి జగద్గురువుల ఆశీస్సులతో ఈ అయుత చండీ యాగ యజ్ఞ కార్యక్రమాలు అత్యంత వైభవోపేతంగా కనుల పండుగగా ఆలయ ప్రాంగణంలో భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయని అశేష భక్త జనం ఈ కార్యక్రమంలో ఆయుత చండీ యాగ యజ్ఞం మహోత్సవంలో భాగంగా అమ్మవారి గుడి ప్రాంగణంలో దైవభక్తితో భక్తులు అందరూ అమ్మవారి భజన కీర్తనలు మారుమోగాయి పూజా కార్యక్రమాలలో పాల్గొన్న మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆయుత చండీయాగ యజ్ఞ కార్యక్రమాలలో పాల్గొని అమ్మవారి పూజా కార్యక్రమాలకు రావడం ఆనందదాయకం అన్నారు ఆయన మాట్లాడుతూ వెంకటాపూర్ గ్రామంలో శ్రీ లలితా పరమేశ్వరి అమ్మవారి ఆలయం నిర్మించడం దైవానుగ్రహం అమ్మవారి ఆశిర్వచనమని గతంలో ఇదే స్థలంలో హనుమాన్ దేవస్థానం నిర్మించడానికి నా స్నేహితుడు వెంకటాపూర్ గ్రామస్తుడు నర్సింగరావు కోరిక మేరకు అప్పట్లో నాకు తోచిన సహాయం అందించాను ఈరోజు హనుమాన్ టెంపుల్ ప్రాంగణంలో నిర్మించబడ్డ శ్రీ లలితా పరమేశ్వరి దేవస్థాన ఆలయంలో చండీ యాగ యజ్ఞం కార్యక్రమము నిర్వహించడం ఈ యొక్క పుణ్యభూమి గొప్పతనం గ్రామస్తులు అదృష్టంగా భావిస్తున్నాను ఈ ప్రాంత ప్రజల అదృష్టం అని అమ్మవారి సన్నిధానంలో జరుగుతున్నటువంటి యజ్ఞ కార్యక్రమాల దైవ నిర్ణయం అని అందరినీ అష్ట ఐశ్వర్యాలతో సుఖశాంతులతో ఉండేలా అమ్మవారి ఆశీస్సులు ప్రజల పట్ల ఉండాలని కోరుకుంటున్నాను మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే హనుమంతరావు అమ్మవారి భక్తుడు ప్రజలకు దీవెనలు అందించాలని అమ్మవారిని కోరుకున్నానని తెలిపారు.. రాష్ట్ర కాంగ్రెస్ నాయ కుడు కావేరి గారి వెంకట్ రెడ్డి మనోహరాబాద్ మాజీ సర్పంచ్ మహిపాల్ రెడ్డి చిన్న శంకరంపేట్ మండల జంగారాయి నూతన సర్పంచ్ ఆవుల గోపాల్ రెడ్డి పాల్గొన్నారు ప్రజలకు ఆయుష్ ఆరోగ్యాలు చేకూరేలా అమ్మవారి ఆశీస్సులు అందరికీ ఉండాలని శ్రీ లలితా పరమేశ్వరి అమ్మవారి గణపతి ద త్తాత్రేయ దేవస్థానంలో పూజలు చేసి ప్రజలం తా సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకున్నానని తెలిపారు.

# వెల్దుర్తి మండలం సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడిగా రంగి కృష్ణ

**వెల్దుర్తి, డిసెంబర్ 24, (సిరి న్యూస్) :** వెల్దుర్తి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా రంగి కృష్ణ(జలాల్పూర్ సర్పంచ్ బి ఆర్ యస్ ) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండలంలోని 12 మంది గ్రామ సర్పంచులు అందరూ కలిసి నూతన కార్యవర్గాన్ని బుధవారం వెల్దుర్తి మండల కేంద్రంలో ఎన్నుకున్నారు.ఉపాధ్యక్షుడిగా రంగా రెడ్డి(మెల్లూరు సర్పంచ్),ప్రధాన కార్యదర్శిగా మల్లేష్ గౌడ్ (యశ్వంత్ రావు పేట్ సర్పంచ్),జాయింట్ సెక్రటరీగా(బి పావని ),కోశాధికారిగా చైతన్య (అరేగూడెం సర్పంచ్)ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా రంగి కృష్ణ మాట్లాడుతూ.. గ్రామ సర్పంచుల సమస్యలు ప్రభుత్వం, దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఐక్యంగా ఉండి గ్రామాలను తిరిగి అభివృద్ధి చేసుకుంటామని స్పష్టం చేశారు.అనంతరం నూతన కార్యవర్గాన్ని మండల నాయకులు శాల్వతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో , వెల్దుర్తి గ్రామ సర్పంచ్ ఆదర్శ్, ఆయా గ్రామాల సర్పంచులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్‌లోకి బీజేపీ కాంగ్రెస్ నాయకులు

**చేగుంట డిసెంబర్ 24 (సిరి న్యూస్) :** చేగుంట మండలం అనంతసాగర్ గ్రామానికి చెందిన వివిధ పార్టీల డైరెక్టర్లు,చైర్మన్లు, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరరు.. ఈసందర్భంగా ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంను సాకారం చేసి ప్రజల ఆకాంక్షలను నెరవేర్చిన పార్టీ బీఆర్ఎస్ పార్టీ మాత్రమేనని పేర్కొన్నారు. కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో సమగ్ర,అభివృద్ధి సాధించిందని, ముఖ్యంగా గ్రామాల రూపురేఖలు పూర్తిగా మారాయని అన్నారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకు సముచిత గౌరవం, గుర్తింపు కల్పిస్తామని, పార్టీ బలోపేతానికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

# ఆడపడుచులలో ఆనందం కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం

- **సీహెచ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి**



**చేగుంట డిసెంబర్ 24,సిరి న్యూస్) :** ఆడపడుచు పెళ్లికి ఆనందం, ఆడపడుచుల పెళ్లికి ఆర్థిక భరోసాగా, నిలుస్తూ, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న మహా పథకం, కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్, అని దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు, చేగుంట మండలం రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో దుబ్బాక నియోజకవర్గానికి చెందిన అర్హులైన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి &షాదీ ముబారక్ చెక్కులను స్వయంగా అందజేశారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా, మాట కంటే పని ముఖ్యమనే నమ్మకంతో ముందుకు సాగుతున్న నాయకత్వానికి ఇదే నిదర్శనం అని ఆయన పేర్కొన్నారు.

# ఆయుత చండీయాగ యజ్ఞం

- **పాల్గొన గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి**



**(ప్రాన్ డిసెంబర్ 24 సిరి న్యూస్) :** తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో శ్రీ లలితా పరమేశ్వరి దేవి అమ్మవారి ఆలయంలో అయుత చండీ యాగ యజ్ఞ కార్యక్రమాలలో భాగంగా బుధవారం సాయంత్రం పూజ కార్యక్రమాలలో పాల్గొన్న గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి నీ గుడి నిర్వాహకులు రవీంద్ర శర్మ సన్మానించి తీర్థ ప్రసాదలు అందించారు నర్సారెడ్డి మాట్లాడుతూ నేను గజ్వేల్ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు నా నియోజకవర్గ పరిధిలో ఈ గ్రామం ఉన్నదని ఈ వెంకటాపూర్ గ్రామస్తులకు ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు..

## కాళ్లకల్ పంచాయతీ పాలకవర్గం సభ్యులకు సన్మానం



**మనోహరాబాద్, డిసెంబర్ 24. సిరి న్యూస్) :** మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ కాళ్ళకల్ లో పంచాయతీ పాలకవర్గం సభ్యులను బుధవారం గ్రామ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఇంద్రసేనా యాదవ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అమరేందర్ లతో పాటు పలువురు వారిని ఘనంగా సన్మానించారు. స్థానిక సర్పంచ్ మద్దూరి నవ్య భర్త మండల కాంగ్రెస్ పార్టీ పార్టీ సీనియర్ నాయకుడు నాగరాజు గౌడ్ తో పాటు వార్డు సభ్యులు గుజ్జల స్వామి, ఇర్ఫాన్, యేశం మల్లేశం, కొమ్ము సురేష్ లతోపాటు పలువురిని సన్మానించారు. గ్రామంలో ప్రధాన సమస్య అయిన సీసీ రోడ్డు నిర్మాణం, తాగునీటి సరఫరా, మురికి కాలువల నిర్మాణం, దోమల నివారణ, వీధిలైట్ల పరిష్కారం చేపట్టాలని కోరారు.

## క్రిస్మస్ కళ.. సుందరంగా ముస్తాబైన చర్చిలు




**చేగుంట డిసెంబర్ 24,సిరి న్యూస్) :** చేగుంట మండల పరిధిలోని ఆయా గ్రామాల్లోని చర్చిలలో, క్రిస్మస్ వేడుకలకు, అలంకరణలైట్లతో సుందరంగా ముస్తాబయ్యాయి. రంగురంగుల విద్యుత్ దీపాలు, క్రిస్మస్ చెట్టు, శాంటా క్లౌజులతో చర్చిలు దగదగా మెరిసిపోతున్నాయి. గురువారం ఉదయమే ప్రార్థనలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసాం అని పొలంపల్లి పాస్టర్ రాజశేఖర్ తెలిపారు,దీంతో ప్రార్థన మందిరాలు నూతన శోభను సంతరించుకొనున్నాయి.

# చౌటకుర్ గ్రామ సర్పంచ్‌గా బాధ్యతలు




- గ్రామ అభివృద్ధి లక్ష్యంగా
- జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంచినీటి సమస్య తీర్చడం కోసం బోర్ వేయించిన సర్పంచ్
- పర్కల రామ్ రెడ్డి

**చౌటకూర్ డిసెంబర్ 24 (సిరిన్యూస్):** అందోల్ నియోజకవర్గం చౌటాకుర్ గ్రామంలో నూతనంగా గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన ప్రమాణ స్వీకారం చేసిన ఒకరోజు అవుతున్న అప్పుడే తాను గ్రామ ప్రజల కోసం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు కాదు. నా గ్రామ ప్రజల కోసం ఎంతటి పనినైనా చేసి వాళ్లకు వెన్ను దండగ ఉంటూ నా గ్రామాన్ని అభివృద్ధి చేయడంలో ముందు వరసలో ఉంటానని పర్కల రామ్ రెడ్డి అన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మంచినీటి సమస్య ఉన్నదని తెలుసుకొని గ్రామ పెద్దలతో సంప్రదింపులు జరిపి బుధవారం ఉదయం 8 గంటల సమయంలో పార్టీలకు అతీతంగా గ్రామ పెద్దలు యువకులు పాఠశాలలో మంచినీటిని ఏర్పాటు చేయడం కోసం బోర్ వేయిస్తున్న కార్యక్రమానికి అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది. పాఠశాలలో బోరు వేసిన తర్వాత పుష్కలంగా నీళ్లు వచ్చాయి అది చూసిన గ్రామ ప్రజలు గ్రామాభివృద్ధికి బాటలు వేసిన మీసేవ మరువలేనని గ్రామ ప్రజలు పర్కల రామ్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా గ్రామ ప్రజల ఆశీస్సులు, నాపై ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటూ అదే తరహాతో కార్యక్రమాలు చేపడుతూ ఉంటానాని నేను చేస్తున్న పనిలో ఇలా అందరు ఎప్పుడూ నాకు సహకరించాలని పర్కల రామ్ రెడ్డి అన్నారు . ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు దారుణం



- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అదెల్లి రవీందర్

**అమీన్ పూర్ డిసెంబర్ 25 (సిరిన్యూస్)**: బంగ్లాదేశ్ రాష్ట్రంలో హిందువులపై జరుగుతున్న దాడులు జరిపి, సజీవదహనాలు చేయడం అత్యంత ముర్కమైన చర్య అని ఇచర్యలను తీవ్రంగ ఖండిస్తున్నామని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అదెల్లి రవీందర్ తెలిపారు.ఇటీవల బంగ్లాదేశ్ లో మైనారిటీ హిందువులను టార్గెట్ చేసిన దాడులకు నిరసనగ సంగ్ పరివార్ అధ్యర్యంలో అమీన్ పూర్ పట్టణంలోని కాలనీలలో భారీ ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆధెల్లి రవీందర్ మాట్లాడుతూ హిందూ దేశామైన భారతదేశంలో హిందువులపై మరియు మైనారిటీ లుగా ఉన్న ముస్లిం దేశాలలో హిందువులపై దాడులు జరుగుతుంటే కుహనా రాజకీయ పార్టీలు నిమ్మకు నీరెత్తినట్లు స్పందించకపోవడం దారుణమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఇతర మతాలను దూషిస్తే కేసులు పెడతామంటున్న రేవంత్ రెడ్డీ హిందువులపై దాడులు జరుగుతుంటే చోద్యం చూస్తున్నారని, వారి వైఖరి మార్చుకోకపోతే యావత్ హిందూసమాజం జాగృతమై ధ్వజమెత్తితే కాంగ్రెస్ పార్టీకి పుట్టగతులు ఉండవని హెచ్చరించారు. హిందూ సమాజం ఆలోచన విధానం మారి హిందూ సమాజ సంరక్షణకు అండగా నిలబడే పార్టీలను సమర్ధించాలని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో బీజేపీ ప్రదాన కార్యదర్శి రమేష్ రెడ్డీ, గోపాల్, సుమన్, కొత్తపల్లి రమేష్, శ్రీకాంత్, మరియు వివిధ హిందూ సంఘాల నాయకులు, యువకులు, హిందూ బంధువులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## జోగిపేట ఎస్సై పాండుకి శాలువాతో సన్మానం

- అల్మైపేట గ్రామ సర్పంచ్ బేగరి దుర్గాప్రసాద్



**అందోల్, సిరిన్యూస్ :** అందోల్ మండల్ అల్మైపేట గ్రామ నూతన సర్పంచ్ గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా జోగిపేట స్థానిక ఎస్సై పాండు కీ మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి , స్వీట్ తినిపించిన అల్మైపేట గ్రామ సర్పంచ్ బేగారీ దుర్గాప్రసాద్.

## జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు స్పందన ఎంపిక




**అమీన్ పూర్, డిసెంబర్ 25, (సిరిన్యూస్)**: పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో డిసెంబర్ 25 నుండి 28వ తేదీ వరకు జరిగే జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు రామచంద్రాపురం మండలం ఈదుల నాగులపల్లి గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ నాయకులు ముక్కెర లింగమయ్య సోదరుడు ముక్కెర పద్మారావు, శకుంతల కుమార్తె ముక్కెర స్పందన ఎంపికయ్యారు. డిసెంబర్ 2 నుండి 4వ తేదీ వరకు నల్గొండ జిల్లాలో జరిగిన రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో సంగారెడ్డి జిల్లా నుండి ప్రాతినిధ్యం వహించి మంచి ప్రతిభ కనబరచిన స్పందనను జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక చేశారు. గ్రామస్థాయి నుండి జాతీయస్థాయి క్రీడలకు ఎంపికైన స్పందన జాతీయస్థాయి పోటీలలో మంచి ప్రతిభ కనబరచి జిల్లాకు, ప్రాంతానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు. ఈ సందర్భంగ స్పందనకు జిల్లా కబడ్డీ అసోసియేషన్ సభ్యులు, గ్రామస్తులు, శ్రేయోభిలాషులు అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు.

# క్రిస్మస్ సందడి




**సదాశివపేట. డిసెంబర్ 24. (సిరి న్యూస్):** సదాశివపేట పట్టణంలో బుధవారం నాడు శాస్త్రి రోడ్డు తిలక్ రోడ్డు గాంధీ రోడ్డు సుభాష్ రోడ్ క్రిస్మస్ పండుగ సందర్భంగా రోడ్లన్నీ కిక్కిరిసిపోయాయి. షాపింగ్ మాల్స్, బ్యాంగిల్స్ స్టోర్స్, చిన్న వ్యాపారస్తు నుండి పెద్ద వ్యాపారస్తుల వరకు పండుగ సీజన్ నెలకొంది. డిసెంబర్ 25న లోకరక్షకుడైన యేసుక్రీస్తు బెత్లెహేములోని పశువుల పాకలో జన్మించాడు. దేవదూతలు గొర్రెల కాపరులకు ఈ శుభవార్తను తెలిపి, నక్షత్రం ద్వారా జ్ఞానులు శిశువును దర్శించారు. ఇది ప్రేమ, శాంతికి ప్రతీక అని క్రైస్తవుల ముఖ్య ఉద్దేశం. క్రిస్మస్ పండగ అనేది ప్రపంచానికి సంబంధించిందని క్రైస్తవులకు ఇది అతి పెద్ద పండుగ కాబట్టి ప్రపంచం నలుమూలల జరుపుకుంటారు. ఈ సందర్భంగా సాయిరాం షాపింగ్ మాల్ యజమానులు బచ్చు ప్రకాష్, బచ్చు ముఖేష్, బచ్చు దినేష్ లు మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ సందర్భంగా ఈ సంవత్సరం వ్యాపారాలు మెరుగుపడ్డాయి అన్నారు.





## శ్రీసిద్ధి గణపతి దేవాలయంలో
# హుండీ లెక్కింపు

- హుండీ ఆదాయం మొత్తం రూ.28,51,850
- దేవస్థానం చైర్మన్ హరిప్రసాద్ రెడ్డి, ఈఓ లావణ్య

**పటాన్ చెరు, డిసెంబర్ 24, (సిరి న్యూస్) :** పటాన్ చెరు మండలం రుద్రారం గ్రామ సమీపంలోని గణేష్ గడ్డ ప్రసిద్ధ శ్రీ సిద్ధి గణపతి దేవాలయంలో బుధవారం హుండీ లెక్కింపు నిర్వహించారు. 97 రోజులకు గాను హుండీ ఆదాయం రూ.27,20,447 (ఇరవై ఏడు లక్షల ఇరవై వేల నాలుగు వందల నలభై ఏడు రూపాయలు), అన్నదానం హుండి ఆదాయం రూ.1,31,403 (ఒక లక్ష ముప్పై ఒక్క వేయి నాలుగు వందల మూడు రూపాయలు), మొత్తం హుండీ ఆదాయం రూ.28,51,850 వచ్చిందని శ్రీ సిద్ధి గణపతి దేవస్థానం చైర్మన్ హరి ప్రసాద్ రెడ్డి, ఆలయ ఈఓ లావణ్యలు తెలిపారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ పర్యవేక్షణ అధికారి వి.శ్రీనివాస్ సమక్షంలో హుండీ లెక్కింపు కొనసాగింది. ఈ యొక్క హుండీ ఆదాయాన్ని దేవాలయ అభివృద్ధికి వినియోగిస్తామని తెలిపారు. భక్తుల అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తున్నామని వారు తెలిపారు. అదేవిధంగా దేవాలయం బయట సిఎస్ఆర్ నిధులతో తోషిబా పరిశ్రమ సహకారంతో టాయిలెట్స్ బ్లాక్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు, ఆలయ సిబ్బంది, సేవా సమితి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.





## అయ్యప్ప స్వాములు శబరిమలకు ప్రయాణం





**అందోల్ డిసెంబర్ 24 (సిరిన్యూస్) :** జోగిపేట అయ్యప్ప స్వామి ఆలయంలో పడి పూజ చేసి ఇరుముడి కట్టుకొని శబరిమాలకు ప్రయాణం అయ్యప్ప స్వాములు బయలుదేరారు. అయ్యప్ప స్వామి ఇరుముడి కట్టుకొని బయలుదేరుతున్న అయ్యప్ప స్వామి కుటుంబ సభ్యులందరూ, భక్తులు ఆలయంలోకి వచ్చి, తీర్ధ ప్రసాదాలు ,అన్న ప్రసాదం తీసుకున్నారు. కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి వైస్ చైర్మన్ పి జైపాల్ రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్లు డిబీ నాగభూషణం, మల్లికార్జున్, బిఆర్ఎస్ నాయకులు లక్ష్మీకాంత రెడ్డి, లింగ గౌడ్, చాపల వెంకటేశం, అర్జునయ్య, సర్పంచ్ వసంత్ రెడ్డి, మహేష్ యాదవ్, వీరన్న, నరసింహారెడ్డి, నాయి కోటి అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## ఏసుక్రీస్తు బోధనలు ఆచరణీయం



**పటాన్ చెరు, డిసెంబర్ 24, (సిరి న్యూస్) :** ఏసుక్రీస్తు బోధనలు సదా ఆచరణీయమని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. క్రిస్మస్ పర్వదినం పురస్కరించుకొని బుధవారం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని క్యాంపు కార్యాలయంలో.. నియోజకవర్గ పరిధి లోని 350 చర్చిలకు సొంత నిధులతో కేకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్ద కాలంగా క్రిస్మస్ పర్వదినం పురస్కరించు కొని నియోజకవర్గ పరిధిలోని ప్రతి చర్చికి కేకు ను పంపించి శుభాకాంక్షలు తెలియ జేశారు. శాంతికి, ప్రేమకు క్రిస్మస్ పండుగ ప్రతీక అని అన్నారు. సొంత నిధులతో నూతన చర్చిల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం అందించడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలలో క్రిస్టియన్ల కు తగు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. నియోజకవర్గ ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వెంకటేష్, పాస్టర్లు అబ్రహం, భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.



## విశ్వహింద పరిషత్ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ



**సదాశివపేట. డిసెంబర్ 24. (సిరి న్యూస్) :** బంగ్లాదేశ్లో హిందువుల పైన జరుగుతున్న హింసకాండను ఖండిస్తూ విశ్వహిందూ పరిషత్ కేంద్రం బుధవారం నాడు సదాశివపేటలో విశ్వహిందూ పరిషత్, సదాశివపేట హిందూ సంఘాలు, అయ్యప్ప సేవా సమితి, మందిర భక్తులు, నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. స్థానిక ప్రభు మందిరం నుండి నిరసన ర్యాలీ ప్రారంభించి పట్టణ పురవీధులుగా గాంధీ చౌక్ శాస్త్రి రోడ్డు, మీదుగా బస్టాండ్ చేరుకోవడం జరిగింది. బస్టాండ్ వద్ద బాంగ్లాదేశ్ జిహాదీముకల దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు పవన్ కుమార్ మాట్లాడుతూ బాంగ్లాదేశ్ లోని హిందువులని కాపాడాలని అక్కడ ప్రభుత్వాన్ని అదేవిధంగా భారత ప్రభుత్వానికి కూడా జోక్యం చేసుకొని హిందువుల ప్రాణాలను కాపాడాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో పలు హిందూ సంఘాలు, యువకులు భారీ ఎత్తున పాల్గొన్నారు

## నూతన సర్పంచ్లకు ఎమ్మెల్యే సన్మానం



**పటాన్ చెరు, డిసెంబర్ 24 (సిరి న్యూస్) :** పటాన్ చెరు నియోజకవర్గం గుమ్మడిదల మండల పరిధిలోని అనంతారం, వీరారెడ్డిపల్లి, కొత్తపల్లి, రామిరెడ్డి బావి, నల్లవల్లి, కానుకుంట, మంబాపూర్ గ్రామాలకు ఇటీవల ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచ్లు, వార్డు సభ్యులను పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఘనంగా సన్మానించారు. బుధవారం పటాన్చెరు పట్టణం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జిఎంఆర్ ను వారు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రజల చేత ఎన్నికయ్యే ప్రజా ప్రతినిధులు ప్రజా సంక్షేమమే పరమావధిగా పనిచేయాలని సూచించారు. గ్రామాల అభివృద్ధికి ఎల్లప్పుడూ సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గుమ్మడిదల మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, సీనియర్ నాయకులు షేక్ హుస్సేన్, వెంకటేష్, నూతన సర్పంచులు కొమ్ము శ్రీను, దుర్గా నర్సింగ్ రావు, మంజుల సత్తయ్య, ఉప సర్పంచులు పోచయ్య, యాదిరెడ్డి, జయేంద్ర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధి కోసం తోడ్పాటు అందిస్తా



- పాఠశాల భవన నిర్మాణం శంకుస్థాపన

**గుమ్మడిదల, డిసెంబర్ 24 (సిరి న్యూస్)** : పాఠశాల విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని భవన నిర్మాణం కు శంకుస్థాపన కార్యక్రమంను నిర్వహించినట్లు కానుకుంట గ్రామ సర్పంచ్ ఇప్ప వెంటారెడ్డి తెలిపారు. గుమ్మడిదల మండల పరిధిలోని కానుకుంట గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవన నిర్మాణంకు అడ్వెంటా విత్తనాల పరిశ్రమ సహకారంతో 30 లక్షల వ్యయంతో నూతన భవన నిర్మాణముకు నూతన సర్పంచ్ పెంట రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను పదవి బాధ్యతలు చేపట్టాలని విద్యపై ప్రత్యేక దృష్టి సాధించాలనే ఉద్దేశంతో పాఠశాల భవన నిర్మాణం కు శంకుస్థాపన చేయడం జరిగింది అన్నారు. గ్రామంలో పాఠశాలలో విద్యార్థుల సంఖ్య అధికంగా ఉన్నందున భవనాలు సరిపోకపోవడం మూలాన విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని భవన నిర్మాణ కార్యక్రమం చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. తమ గ్రామ సమీపంలోని పరిశ్రమ ఆర్థిక సహకారంతో భవన నిర్మాణం కు ముందుకు వచ్చినందుకు పరిశ్రమ యజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నీరజ, ఉపసర్పంచ్ పాషా గ్రామ కమిటీ అధ్యక్షులు అమ్జత్ ఖాన్, కుమ్మరి వెంకటేష్ ఇప్ప లక్ష్మీనరసింహారెడ్డి, పెంటేష్ నాగులు తదితరులు పాల్గొన్నారు.

# నట్టల నివారణ మందుతో జీవాలలో ఆరోగ్య పరిపుష్టి

- పశు వైద్యాధికారి సుధాకర్



**నార్సింగి, డిసెంబర్ 24 (సిరి న్యూస్)** : ప్రభుత్వం ఉచితంగా అందించే నట్టల మందుతో సన్న జీవాలలో ఆరోగ్య పరిపుష్టి లభిస్తోందని మండల పశు వైద్యాధికారి సుధాకర్ దేశముఖ్ అన్నారు. మండల పరిధిలోని భీం రావు పల్లి, వల్లూరు గ్రామాలలో బుధవారం ఉచిత నట్టల నివారణ మందు పంపిణీ కార్యక్రమాన్ని మండల పశు వైద్యాధికారి వల్లూరు గ్రామ సర్పంచ్, భీం రావు పల్లి సర్పంచ్ జనార్ధన్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పశు వైద్యాధికారి మాట్లాడుతూ ఉచిత నట్టల ముందు పంపిణీ కార్యక్రమం మండల వ్యాప్తంగా వివిధ తేదీలలో నిర్వహిస్తామని తెలిపారు. నర్సపల్లి లో డిసెంబర్ 25, నార్సింగి 26, జప్తి శివునూరు 27, శంఖాపూర్ 29, వల్లభాపూర్ 30, శేరిపల్లి 31, కాసులాపూర్ లో జనవరి 1 నాడు నిర్వహిస్తామని తెలిపారు. మండల పరిధిలోని సన్న జీవాల( గొర్రెలు, మేకలు) రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బుధవారం వల్లూరు, భీం రావు పల్లి గ్రామాలలో నిర్వహించిన కార్యక్రమం లో 470 మేకలకు నట్టల ముందు పంపిణీ చేసినట్లు తెలిపారు. భీంరావుపల్లి ఉప సర్పంచ్ గరిజల మనోహర్, వల్లూరు ఉప సర్పంచ్ మిర్ద్దొడ్డి రేఖ, ఎల్.ఎస్.ఏ శ్రీనివాస్, గోపాల మిత్ర ఫజల్, ఓ.ఎస్ స్వామి, మధు, బాబు, రైతులు కుమార్, నరసయ్య, సురేష్, మణెమ్మ, బాబు, బలరాం మంజుల పాల్గొన్నారు.

యూరియా కోసం

## రైతులకు తప్పని తిప్పలు




**చిలిపిచేడ్ డిసెంబర్ 24(సిరి న్యూస్)** : చిలిపిచేడ్ మండల కేంద్రంలో పిఎసిఎస్ సెంటర్లో ఉన్నటువంటి యూరియా ఆన్లైన్ బుకింగ్ చేసుకుంటేనే యూరియా ఇస్తామంటున్న అధికారులు రైతులు తమ వద్ద స్మార్ట్ ఫోన్ లేదని ఆన్లైన్ బుకింగ్ యాప్ గురించి మాకు ఎలాంటి అవగాహన లేదంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతులు క్యూ లో ఉన్నారు యూరియా సరిపడా అందించాలని ప్రభుత్వాన్ని రైతులు కోరుతున్నారు.



## సాఫ్ట్ బాల్ క్రీడలు ప్రారంభించిన సర్పంచ్ అనూష

**మనోహరాబాద్, డిసెంబర్ 24. సిరి న్యూస్)** : మండల కేంద్రమైన మనోహరాబాద్ లో బుధవారం స్థానిక సర్పంచ్ అనూష భాస్కర్ యాదవ్ సాఫ్ట్ బాల్ క్రీడల పోటీలను స్థానిక తెలంగాణ క్రీడా ప్రాంగణంలో లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి, గజ్వేల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తూముకుంట నర్సారెడ్డి, ఒలంపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మల్లారెడ్డి లు హాజరై ఈ క్రీడలను సర్పంచ్ అనూష తో కలిసి వారు ప్రారంభించారు. పదవ తెలంగాణ అంతర్ జిల్లాల సబ్ జూనియర్ బాలికల సాఫ్ట్ బాల్ ఛాంపియన్షిప్ పోటీలను ప్రారంభించినట్లు సర్పంచ్ అనూష తెలిపారు. బుధవారం ఈ పోటీలలో భాగంగా మెదక్ జిల్లా జట్టు భూపాలపల్లి జట్టు పై 2-0 తో, నిజామాబాద్ జట్టు హనుమకొండ జట్టు పై 10-0 తో విజయం సాధించాయి. ఈ కార్యక్రమంలో నాయకులు పురం రవికుమార్ ముదిరాజ్ లతోపాటు పలువుల నాయకులు పాల్గొన్నారు.

# తుక్కాపూర్ గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకు వెళ్లడమే లక్ష్యం

- నూతన సర్పంచ్ ఆంజనేయులు ఉప సర్పంచ్ రవీందర్



**కొల్చారం డిసెంబర్ 24( సిరి న్యూస్)** : తమ గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు పనిచేస్తామని తుక్కాపూర్ గ్రామ సర్పంచ్ దొడ్లే ఆంజనేయులు అన్నారు. తన సొంత డబ్బులతో గ్రామపంచాయతీకి 20 హై ఓల్టేజ్ విద్యుత్తు దీపాలను గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆరె రవీందర్, టిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మల్లయ్య, వార్డు సభ్యులు సర్ధన సుధాకర్, ఎలుక గంగయ్య, గ్రామస్తులు టేక్మాల్ మల్లప్ప, శంకర్ రావు, ఆయలి శేఖర్, సిద్దప్ప శ్రీశైలం, రాజు, చంద్ర శేఖర్, బిక్షపతి, నర్సింలు, శివశంకర్, దుర్గేష్, కిష్టయ్య, కృష్ణ, గ్రామ పంచాయతీ సిబ్బంది దానయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

**చేగుంట డిసెంబర్ 24,సిరి న్యూస్)** : చేగుంట మండలం పొలం పల్లి గ్రామానికి చెందిన మారబోయిన పర్వతాలు(40) 20.12. 2025 నాడు రాత్రి సమయంలో ఏదో గుర్తు తెలియని పురుగుమందు తాగగా, ఇది గమనించిన కుటుంబ సభ్యులు మెరుగైన చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రి కి తరలించారు, చికిత్స పొందుతూ మరణించడు, ఇట్టి విషయములో మృతుని కుమార్తె శైలజ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు చేగుంట ఎస్సై చైతన్యకుమార్ రెడ్డి తెలిపారు.

# మంత్రిని సన్మానించిన కాంగ్రెస్ అధ్యక్షులు నవీన్ కుమార్



**చేగుంట డిసెంబర్ 24 (సిరి న్యూస్)** : చేగుంట మండల పర్యటనకు వచ్చిన జిల్లా ఇంచార్జీ మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి ని చేగుంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు, ఈ కార్యక్రమం లో ఉపాధ్యక్షులు మసాయిపెట్ శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ కొండి శ్రీనివాస్, వివిధ సంఘాల నాయకులు, యూవ నాయకులు సంద్రుగు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



చేగుంట మండల పర్యటనకు వచ్చిన జిల్లా ఇంచార్జీ మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి చేగుంట మార్కెట్ కమిటీ నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు తాడేపల్లి వెంగల్ రావు, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి తో కలిసి శాలువాతో సన్మానం చేశారు, ఈ కార్యక్రమం లో ఉపాధ్యక్షులు మసాయిపెట్ శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ కొండి శ్రీనివాస్, వివిధ సంఘాల నాయకులు, యూవ నాయకులు సంద్రుగు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. **చేగుంట సిరి న్యూస్:**




## నార్సింగి సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడిగా యువ సర్పంచ్ మహేందర్ సింగ్ ఏకగ్రీవం

**నార్సింగి, డిసెంబర్ 24 (సిరి న్యూస్) :** నార్సింగి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా శంఖాపూర్ తాండా సర్పంచ్ నేనావత్ మహేందర్ సింగ్ ను మండల కేంద్రం లో బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఫోరం ఉపాధ్యక్షుడిగా వల్లూరు సర్పంచ్ పిప్పిరి వినోద్ కుమార్, ప్రధాన కార్యదర్శి గా నర్సంపల్లి సర్పంచ్ కొండాపురం భగ్య లక్ష్మీ రాజు గౌడ్, కార్యదర్శి శేరిపల్లి సర్పంచ్ బండారి సంతోష గోండా స్వామి, కోశాధికారి జప్తి శివునూరు సర్పంచ్ నరసింహులు, సలహాదారుగా పెద్ద తండా సర్పంచ్ దుశాని ఛత్రియా నాయక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం మహేందర్ సింగ్




మీడియా తో మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి నార్సింగి సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. తన పై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా అన్ని గ్రామాల సర్పంచులను కలుపుకుని మండల అభివృద్ధి లో ముందుకు సాగుతానని అన్నారు. మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, దుబ్బాక శాసనసభ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి, మైనంపల్లి హనుమంత్ రావు ఆశీస్సులతో, సహకారం తో అభివృద్ధి పనులు చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో నార్సింగి ఉప సర్పంచ్ యెన్నం రాజేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలరాజు గౌడ్, గోండా స్వామీ, సంపత్ రెడ్డి, అంచనూరి రాజేష్, రాజేశ్వర్ గౌడ్ తదితరులు పాల్గొని నూతన ఫోరం కు శుభాకాంక్షలు తెలిపారు.

## చేగుంట నూతన పాలకవర్గాన్ని అభినందించిన మంత్రి



**చేగుంట డిసెంబర్ 24,సిరి న్యూస్) :** చేగుంట పట్టణ గ్రామపంచాయతీ కార్యాలయాన్ని జిల్లా ఇంచార్జ్ మంత్రి, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి డా. జి. వివేక్ వెంకట స్వామి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి తో సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకట్ స్వామి నూతనంగా ఎన్నికైన సర్పంచ్ సండ్రుగు స్రవంతి సతీష్, ఉపసర్పంచ్ రఫిక్,,వార్డు సభ్యులు కలిసి మంత్రి ని సన్మానించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉపసర్పంచ్,వార్డు సభ్యులకు మంత్రి వివేక్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా తాను మాట్లాడుతూ ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు అవగాహన కలిగి ఉండాలని, ప్రజలకు అందుబాటులో ఉండాలని మంత్రి వారికి సూచించారు. గ్రామ స్వరాజ్యం ప్రజాపాలనకు ప్రతీక అని పేర్కొన్నారు. కొత్తగా ఎన్నికైన సర్పంచులు, వార్డు సభ్యులకు దిశా నిర్దేశం చేశారు, ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, మార్కెట్ కమిటీ అధ్యక్షులు వెంగల్ రావు, డైరెక్టర్ లు, వివిధ సంఘాల నాయకులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు,

## క్రిస్మస్ పండగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలి

### ▪ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ ప్రతినిధి:డిసెంబర్ 24(సిరి న్యూస్) :** యేసుక్రీస్తు జన్మదినోత్సవమైన క్రిస్మస్ పర్వదినాన్ని ప్రతి ఒక్కరు ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. గురువారం క్రిస్మస్ పండగను పురస్కరించుకొని కలెక్టర్ రాహుల్ రాజ్ క్రిస్టియన్ సోదరులు, సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. యేసు క్రీస్తు జన్మదిన సందర్భంగా క్రైస్తవులు జరుపుకొనే పండగ క్రిస్మస్‌ను ఎంతో పవిత్రంగా భావిస్తారని... క్రీస్తు కరుణామయుడుగా, దయామయుడుగా ఆయన అందరి ఆరాధనలు అందుకుంటున్నారని కలెక్టర్ తెలిపారు. అలాగే సాటి మనుషుల పట్ల ప్రేమ, నిస్సహాయుల పట్ల కరుణ, శత్రువుల పట్ల క్షమ, ఆకాశమంతటి సహనం, అవధులు లేని త్యాగం, శాంతియుత సహజీవనం, శత్రువుల పట్ల సైతం క్షమా గుణం కలిగి ఉండటమే యేసుక్రీస్తు అందరికి ప్రబోధించారని దీనిని అనుసరించాలని కలెక్టర్ రాహుల్ రాజ్ కోరారు. క్రిస్మస్ పర్వదినాన్ని ఆనందంగా జరుపుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా ప్రజలందరికీ కలెక్టర్ రాహుల్ రాజ్ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

## డ్రైనేజీ, సీసీరోడ్డు పనుల ప్రారంభం



**మనోహరాబాద్, డిసెంబర్ 24. సిరి న్యూస్) :** మండలంలోని ముప్పిరెడ్డిపల్లి గ్రామంలో బుధవారం స్థానిక సర్పంచ్ రాజనర్సింహ, ఉప సర్పంచ్ రామిరెడ్డి లతోపాటు వార్డు సభ్యులు కలిసి డ్రైనేజీ, సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. రూ. 25 లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తో పాటు సిసి రోడ్డు పనులను చేపట్టనున్నట్లు సర్పంచ్ రాజనర్సింహ తెలిపారు. గతంలో అప్పటి సర్పంచ్ నరాల ప్రభావతి డా. పెంటయ్య తోపాటు పాలకవర్గం ఈ పనులకు శ్రీకారం చుట్టారు. కానీ ఎన్నికల కోడ్ ఉండడంతో పనులు నిలిచిపోయాయి. ప్రస్తుతం ఎన్నికలు పూర్తయినందున ఈ పనులకు శ్రీకారం చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అప్పటి సర్పంచ్ ప్రభావతి పెంటయ్య తోపాటు వార్డు సభ్యుడు సాధు సత్య నారాయణ ముదిరాజ్ లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ



**మనోహరాబాద్, డిసెంబర్ 24. సిరి న్యూస్) :** అర్హులైన మహిళలకు భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఉచిత గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేసినట్లు మండల బిజెపి నాయకుడు అజయ్ కుమార్ తెలిపారు. బుధవారం మండల కేంద్రమైన మనోహరాబాద్ లో మహిళలకు ఉజ్వల యోజన పథకం కింద మంజూరైన గ్యాస్ సిలిండర్లను స్థానిక సర్పంచ్ అనూష భాస్కర్ యాదవ్ తో కలిసి పంపిణీ చేశారు. మహిళలు ఈ ఉచిత గ్యాస్ సిలిండర్లను సద్వినియోగం చేసుకోవాలని అజయ్ కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వెంకటరెడ్డి, వార్డు సభ్యులు శ్రీశైలం పాల్గొన్నారు.

## నట్టల నివారణ టీకా తప్పనిసరి వేయించండి

### ▪ రైతులకు ఆరెగూడెం సర్పంచ్ వెన్నవరం చైతన్య సూచన



**వెల్దుర్తి, డిసెంబర్ 24, (సిరి న్యూస్) :** గాలి కుంటు వ్యాధి నుంచి రక్షించుకునేందుకు పశువులకు, గొర్రెలు,మేకలకు గాలికుంటూ వ్యాధి నివారణ టీకాలను తప్పనిసరిగా వేయించాలని ఆరెగూడెం గ్రామ సర్పంచ్ వెన్నవరం చైతన్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ప్రభుత్వ వెటర్నరీ ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన నట్టల నివారణ టీకాలు అందించే కార్యక్రమాన్ని సర్పంచి ప్రారంభించి మాట్లాడారు. రైతులకు వెటర్నరీ డాక్టర్లు అందుబాటులో ఉంటారని తెలియజేశారు. పశువులకు అవసరాన్ని మందులు అందుబాటులో ఉంచి వాటిని రక్షించుకోవాల్సిన బాధ్యత కూడా మనపై ఉందని ఆరోగ్యంగా ఉంటేనే పశువులు కాపలదారులకు మేలు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దుర్గయ్య, సత్తిరెడ్డి,కుస్తీ రాజు , ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానంలో
# దుకాణ సముదాయం బహిరంగ వేలంపాట





అమీన్ పూర్, డిసెంబర్ 25 (సిరిన్యూస్) అమీన్ పూర్ గ్రేటర్ పరిధి బీరంగూడ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానం ప్రాంగణంలో జనవరి 1 2026 నుండి 31 డిసెంబర్ 2026 వరకు సంవత్సరకాలం పాటు వ్యాపారం చేసుకునేందుకు పలు దుకాణ సముదాయాలను దేవాదాయ శాఖ దేవస్థాన కార్యదర్శి శశిధర్ గుప్తా, చైర్మన్ సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో బహిరంగ వేలం బుధవారం నిర్వహించారు. ఈ వేలం పాటలో మొత్తం రూ.42,25,555 ఆదాయం లభించింది.

దుకాణం వారిగా వేలం పాట వివరాలు.

1. కొబ్బరికాయల వేలం - రూ.11,05,000 రూపాయలకు శ్రీకాంత్ రెడ్డి దక్కించుకున్నారు.

2. లడ్డు, పులిహోర వేలం - రూ.9,90,000 రూపాయలకు చంద్రశేఖర్ దక్కించుకున్నారు.

3. కొబ్బరి చిప్పల వేలం - రూ.2,55,000 రూపాయలకు రామారావు దక్కించుకున్నారు.

4. ఇమ్యూజ్ మెంట్ పార్క్ (జాయింట్ వీల్) వేలం - రూ.17,25,000 రూపాయలకు రత్నం దక్కించుకున్నారు.

5. థాయ్ బజార్ వేలం - రూ.1,50,555 రూపాయలకు నరసింహ్మాచారి దక్కించుకున్నారు. ఆ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆశీస్సులతో వ్యాపారస్తులకు మంచి లాభాలు వచ్చి దేవాలయ అభివృద్ధిలో తమ వంతు సహకారం చేసిన ప్రతి ఒక్కరికి దేవాలయ కమిటీ తరపున చైర్మన్ బైసా సుధాకర్ యాదవ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ సీనియర్ అసిస్టెంట్ మల్లికార్జున్ రెడ్డి, సోమేశ్, శివకుమార్‌తో పాటు ధర్మకర్త మండలి సభ్యులు చంద్రశేఖర్, లక్ష్మీకాంతరావు, నిర్మల రమేష్ యాదవ్, ఎల్లయ్య, మల్లేష్ యాదవ్, శ్రీనివాస్, కుమ్మరి మహేష్, దీపక్ గౌడ్, దేవాదాయ శాఖ అధికారులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# శాంతి, ప్రేమ, కరుణ, త్యాగం, ప్రతీకలు క్రీస్తు బోధనలు

- **అమీన్‌పూర్ మునిసిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి**
- **70 చర్చిలకు కేకులు పంపిణీ**

**అమీన్ పూర్, డిసెంబర్ 25, (సిరి న్యూస్) :** క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని అమీన్ పూర్ జీహెచ్ఎంసీ పరిధిలోని 70 చర్చీలకు పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కాటా శ్రీనివాస్ గౌడ్ సూచనల మేరకు మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అధ్యక్షుడు శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో క్మిస్మస్ కేకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ ఏసుక్రీస్తు బోధనలు సర్వ మానవాళికి ఆదర్శప్రాయమని, క్రిస్మస్ పండుగ శాంతి, ప్రేమ, కరుణ, త్యాగం వంటి మానవీయ విలువలకు ప్రతీక అని వాటిని ప్రతిఒక్కరూ ఆచరించాలన్నారు. పరస్పర సహకారం, సహనం, సోదరభావంతో జీవించడమే క్రిస్మస్ పండుగ సందేశమని తెలిపారు. అమీన్ పూర్ జీహెచ్ఎంసీగ ఏర్పడ్డాక మొదటి పండగ క్రిస్మస్ రావడం, జీహెచ్ఎంసీ పరిధిలోని 70 చర్చిలకు క్రిస్మస్ కేకులను ఫాస్టర్ల ద్వారా పంపిణీ చేయడం సంతోషకరమన్నారు. ఈ పండుగను క్రైస్తవులు కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా, ప్రశాంత వాతావరణంలో జరు



పుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మున్నా, మన్నే రవీందర్, మహేష్, ప్రవీణ్, ఈశ్వర్ రెడ్డి, చుక్కారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, కృష్ణ యాదవ్, శ్రీధర్, కృష్ణగౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ చర్చిల ఫాస్టర్లు పాల్గొన్నారు.



## సదాశివపేట అభివృద్ధి
# జగ్గారెడ్డితోనే సాధ్యం

- **కాంగ్రెస్ నాయకుడు బిట్ల ప్రేమ్ కుమార్**



**సదాశివపేట. డిసెంబర్ 24 (సిరి న్యూస్) :** గత పది సంవత్సరాల బి ఆర్ఎస్ పాలనలో సదాశివపేట పట్టణ అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని కాంగ్రెస్ నాయకుడు బిట్ల ప్రేమ్‌కుమార్ తీవ్ర విమర్శలు చేశారు. బుధవారం నాడు సదాశివపేటలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సదాశివపేటకు వచ్చిన నిధులను సక్రమంగా వినియోగించకపోవడం వల్లే పట్టణం ఆశించిన స్థాయిలో అభివృద్ధి చెందలేదని ఆరోపించారు. ప్రజల అవసరాలను పూర్తిగా విస్మరించిన స్థానిక నాయకుల నిర్లక్ష్యమే ఇందుకు ప్రధాన కారణమని పేర్కొన్నారు. రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి సరఫరా వంటి మౌలిక సదుపాయాల్లో పట్టణం తీవ్రంగా వెనుకబడి ఉందని తెలిపారు. ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడినా గత పాలకులు పట్టించుకోలేదని విమర్శించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి నేతృత్వంలో సదాశివపేట అభివృద్ధి దిశగా ముందడుగులు పడుతున్నాయని బిట్ల ప్రేమ్‌కుమార్ అన్నారు. ఇప్పటికే చేపడుతున్న అభివృద్ధి పనులతో పాటు, మరిన్ని నిధులు తీసుకువచ్చి పట్టణాన్ని సమగ్ర అభివృద్ధి పథంలో నడిపించే సామర్థ్యం జగ్గారెడ్డికే ఉందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టీజీఐఐసీ కార్పొరేషన్ చైర్మన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి కూడా సదాశివపేటను పారిశ్రామికంగా అభివృద్ధి చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. పరిశ్రమల స్థాపనకు అనుకూల వాతావరణం కల్పించడంతో పాటు, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా టీజీఐఐసీ ద్వారా పలు చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. సదాశివపేటను భవిష్యత్తులో ఒక పారిశ్రామిక హబ్‌గా తీర్చిదిద్దేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల ఆకరణ కోసం తాము పూర్తి స్థాయిలో కృషి చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి నాయకత్వంలో పట్టణ అభివృద్ధితో పాటు ఆర్థిక ప్రగతి కూడా సాధ్యమవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తోందని, సదాశివపేటను అన్ని రంగాల్లో ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దేందుకు కట్టుబడి ఉందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# స్వతంత్ర అభ్యర్థిగా గెలిచి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న సింగూరి మల్లేశ్వరి





**అందోల్ డిసెంబర్ 24 (సిరిన్యూస్) :** అందోల్ మండల్ అన్న సాగర్ గ్రామం లో స్వతంత్ర అభ్యర్థిగా సర్పంచ్ బరిలో గెలిచి బుధవారం మంత్రి దామోదర్ రాజనర్సింహ తన సంగారెడ్డి స్వగృహంలో కలిసి కాంగ్రెస్ తీర్థం తీసుకున్న సింగూరి మల్లేశ్వరి. కాంగ్రెస్ పార్టీలోకి చేరిన సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్న సాగర్ గ్రామ సర్పంచ్ సింగూరి మల్లేశ్వరి కీ పార్టీలోకి ఆహ్వానించి స్వీట్ తినిపించి ఆర్థిక శుభాకాంక్షలు తెలిపిన మంత్రి. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ సభ్యులు, గ్రామపంచాయతీ వార్డ్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.